

గురుకులాల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఐదు నుంచి తొమ్మిదవ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఎల్లారెడ్డి ప్రిన్సిపాల్ జిల్లా సమన్వయకర్త నాగేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఫిబ్రవరి 23న నిర్వహించిన ప్రవేశ పరీక్షకు హాజరై ఉండాలన్నారు. అదేవిధంగా ఇప్పటి వరకు జరిగిన ప్రవేశాల్లో ఎక్కడ సీటు పొంది ఉండకూడదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి వార్షిక ఆదాయం లక్షయాభై వేలు పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి రెండు లక్షల లోపు ఆదాయం ఉండాలని ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివిన వారై ఉండాలని అన్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 16 నుంచి 17 వరకు ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల కళాశాలలో ఉదయం 9:30 నుంచి దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంపిక విధానం మెరిట్ ఆధారంగా ఉంటుందని పేర్కొన్నారు.

● ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంగ్లీష్ అతిథి అధ్యాపకురాలు పోస్టుకు ఈనెల 16వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రత్యేక అధికారి వీణ భాయి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్హత సంబంధిత సబ్జెక్టు ఇంగ్లీషులో పీజీ, బీఎడ్ విద్యారత కలిగి ఉండాలన్నారు. మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

వాటర్‌ట్యాంక్ ఎక్కి హల్‌చల్

- తన ఇంటి ఎదుట నీటితొట్టె నిర్మాణ విషయమై గ్రామస్థులతో గొడవ
- పోలీసుల రాకతో సద్దుమణిగిన వివాదం



8

సమన్వయ లోపం.. పార్టీకి శాపం



ఎమ్మెల్యే తీరుపై పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి

జుక్కల్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్‌లో కలహాలు కలవరాన్ని కలిగిస్తున్నాయి. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు వ్యవహారశైలే అందుకు కారణమని పార్టీ శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. మొదటి నుంచి పార్టీ జెండాను మోసిన కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోతోందనే వాదన తెరమీదికి వస్తోంది. కష్ట కాలంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన వారికి వేధింపులే బహుమానాలవుతునాయనే చర్చ నడుస్తోంది. పార్టీని పెద్దన్నలా కాపాడుకోవాల్సింది పోయి నేతల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని హైకమాండ్‌కు ఫిర్యాదులు చేసిన ఘటనలు కూడా ఉన్నాయి. నామినేటెడ్, పార్టీ పదువులు దక్కకుండా కాలయాపన చేయడం పట్ల ద్వితీయ శ్రేణి నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తీరు మారకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీనష్టం తప్పదనే సంకేతాలు కేడర్ నుంచి వస్తున్నాయి.

- జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్‌లో కలహాలు
- గ్రూపులను ప్రోత్సహిస్తున్నారనే అపవాదు
- తీవ్రస్థాయికి చేరిన వర్గ పోరు
- ద్వితీయ శ్రేణి నేతలను పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు
- ప్రాధాన్యం దక్కక రాజీనామాకు సిద్ధమైన నామినేటెడ్ చైర్మన్
- ఇప్పటికే పలుమార్లు పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదులు
- సామాన్య కార్యకర్తలకు అందుబాటులో ఉండని పరిస్థితి
- తీరు మారకుంటే స్థానిక ఎన్నికల్లో నష్టం తప్పదంటున్న కార్యకర్తలు

కామారెడ్డి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పార్టీ పెద్దగా సమన్వయం చేయకుండా గ్రూపులను ప్రోత్సహిస్తున్నారనే అపవాదును ఎమ్మెల్యే మూటగట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఏళ్ల తరబడి పార్టీని అంటిపెట్టుకొని పని చేస్తున్న సీనియర్ నేతలను పట్టించుకోకపోవడంతో ఎమ్మెల్యేపై గుర్రుగా ఉన్నారు. నామినేట్, పార్టీ పదవుల్లో సీనియర్లకు ప్రాధాన్యం దక్కకపోవడంతో రగిలిపోతున్నారు. దీనిపై నిజాంసాగర్, జుక్కల్, బిచ్కుంద, మద్నూర్ మండల నాయకులు గతంలో అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. మార్కెట్ కమిటీ పాలక వర్గాల నియామకం సందర్భంగా కేడర్ నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమయింది. పిట్లం మార్కెట్ కమిటీ పాలక మండలి కోసం లాబీయింగ్ జరిగినట్లు విమర్శలు ఉన్నాయి. గతంలో పార్టీకి చెందిన వారిపై పోలీస్ కేసు నమోదు చేయించడంపై ఓ మండల నాయకులు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. నగదుకు సంబంధించిన ఓ వ్యవహారంలో పంచాయతీ మంత్రి సీతక్క వరకు వెళ్లడం గమనార్హం.

అందుబాటులో ఉండకపోవడమే కారణం..

ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం అసంతృప్తికి కారణమవుతోంది. పలు మండలాల నాయకులు ఎమ్మెల్యేను కలవడానికి కూడా అవకాశం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయం లేకపోవడంతో గ్రామస్థాయిలో చైతన్యం తగ్గిపోతోందని స్థానిక నాయకులు చెబుతున్నారు. కార్యకర్తలు, ప్రజా ప్రతినిధుల మధ్య దూరం పెరగడం కాంగ్రెస్ భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అనేక కార్యక్రమాలకు కొందరికే ఆహ్వానాలు అందడంతో మెజార్టీ నాయకులు నిరాశకు గురవుతున్నారు. మద్నూర్, పెద్ద కొడప్‌గల్, నిజాంసాగర్, బిచ్కుంద, పిట్లం మండలాల నాయకులు ఈ విషయంలో బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కష్ట సమయాల్లో ఫోన్ చేసినా స్పందన రాకపోవడంతో కార్యకర్తలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాజీనామాకు సిద్ధమైన చైర్మన్..

నియోజకవర్గంలో ఓ సీనియర్ నేతను దేవాలయ కమిటీ చైర్మన్‌గా నామినేట్ చేశారు. అయితే ఆ మండలంలో జరిగే అధికారిక, పార్టీ కార్యక్రమాల్లో ఆ చైర్మన్‌కు కనీస గుర్తింపు దక్కడం లేదు. దీనికి ఎమ్మెల్యేనే కారణమని సదరు నేత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చివరకు సదరు వ్యక్తి ఎమ్మెల్యే వేధింపులకు తట్టుకోలేక పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. చివరికి సీనియర్లు బుజ్జగింపులతో ఆ చైర్మన్ వెనక్కి తగ్గినట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

స్థానిక ఎన్నికలపై ప్రభావం..

నియోజకవర్గంలో ఇలాగే అసంతృప్తి కొనసాగితే కాంగ్రెస్‌కు నష్టం తప్పని పరిస్థితి కనిపిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జుక్కల్ కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చలు ఊపందుకున్నాయి. ప్రస్తుతం ఉన్న అసంతృప్తి పరిష్కారం కాకపోతే పార్టీకి నష్టం తప్పదని విశ్లేషకులు చెబుతున్నారు. కార్యకర్తలు ఏకమై పని చేయకపోతే ప్రత్యర్థి పార్టీలకు లాభమవుతుంది. కిందస్థాయి కార్యకర్తలు చురుకుగా లేకపోవడం ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. ఎమ్మెల్యే తీరుతో పలు మండలాల్లో ఇప్పటికే పలువురు నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారని సమాచారం. పరిస్థితి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్‌కు స్థానికంగా దెబ్బ తగిలే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వారంలోగా భూ భారతి
దరఖాస్తులను పరిష్కరించాలి

కామారెడ్డి టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): వారం రోజుల్లోగా భూ భారతి పెండింగ్ కేసులను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మహమ్మద్‌నగర్, బిచ్కుంద, గాంధారి, లింగంపేట మండలాల తహసీల్దార్‌లతో భూ భారతి పెండింగ్ దరఖాస్తుల ప్రగతిపై సమీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న ప్రజల భూ సమస్యను వేగంగా పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకవచ్చి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించామన్నారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించి సంబంధిత రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపైన ఉందన్నారు. వెంటనే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆయా మండలాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన వారం రోజుల్లోపే పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, సిబ్బంది పాల్గొన్నారు.



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయాధికారి భార్గవి

బాలికలు చదువుల్లో రాణించాలి

- బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కుమారి టీఎస్పీ భార్గవి

బాన్సువాడ టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : బాలికలు చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బాన్సువాడ జూనియర్ సివిల్ న్యాయాధికారి కుమారి టీఎస్పీ భార్గవి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు చదువును మధ్యలోనే ఆపొద్దన్నారు. బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలని సూచించారు. బాలికల రక్షణకు అనేక చట్టాలున్నాయని, వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరైనా బాల్యవివాహాలు చేసినట్లయితే కఠిన చర్యలుంటాయన్నారు. బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడితే ఫోక్సో చట్టం కింద జైలు శిక్ష విధించబడుతుందన్నారు. చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఎల్ఎన్ మూర్తి, ఖలీల్, పారా లీగల్ వాలంటీర్లు అయ్యాల సంతోష్, ప్రిన్సిపాల్ విజయభారతి తదితరులున్నారు.

రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్

- నాలుగు నియోజకవర్గాల్లో డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తులు కోరుతాం
- ఏఐసీసీ అబ్జర్వర్ రాజ్‌పాల్ కరోల
- కామారెడ్డి నియోజకవర్గంలో కైలాస్ శ్రీనివాస్‌రావు పేరునే ఏకగ్రీవం చేశాం
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ



మాట్లాడుతున్న ఏఐసీసీ అబ్జర్వర్ రాజ్‌పాల్ కరోల

కామారెడ్డి టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ విలువలు, రాజ్యాంగాన్ని కాపా డే ఏకైకపార్టీ కాంగ్రెస్ అని ఏఐసీసీ అబ్జర్వర్ రాజ్‌పాల్ కరోల అన్నారు. మంగళవారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కామారెడ్డి నియోజకవర్గ మం డల, గ్రామ, బ్లాక్ కాంగ్రెస్, అనుబంధ సం ఘాల అధ్యక్షులతో నిర్వహించిన కార్యక్రమం లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ నియోజకవర్గంలో అట్టడుగు స్థాయి కార్యకర్తలతో సంప్రదించి డీసీసీ ఎన్నికకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ప్రతీ ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. అందరూ పాతవ్యక్తినే కోరుకుంటే తిరిగి ఆయనకే ఎన్నుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.


కైలాస్ శ్రీనివాస్‌రావుకే మద్దతు

● ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ

కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావునే తిరిగి నియమించాలని కామారెడ్డి నియోజకవర్గ అన్ని స్థాయిల అధ్యక్షులు ఏకగ్రీవ తీర్మానం చేశారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కైలాస్ శ్రీనివాస్‌రావును మార్చాలని నిర్ణయిస్తే ప్రభుత్వం ఏదైన మం చి అవకాశం కల్పించిన తర్వాతే ఆయనను మారుస్తామని తెలిపారు. సంఘటన్ సృజన్ అభియాన్ దేశవ్యాప్త కార్యక్రమం అని పార్టీని పటిష్టం చేయడానికి కష్టపడేవారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికి చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షు డు కైలాస్ శ్రీనివాస్‌రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహ్మద్‌ఇలియాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి, ఆయా మండల, గ్రామ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి

కామారెడ్డి టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్ర సమీపంలోని ఎన్‌హెచ్-44 పక్కన ఉన్న టీటీఐ(ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) భవనాన్ని మంగళవారం ఎస్పీ రాజేష్‌చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రంకెన్‌డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇవ్వడం, మైనర్ డ్రైవింగ్ చేసిన వారికి అవగాహన కల్పించడం, ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌గా ఉపయోగించబోతున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచే దిశగా ఈ సెంటర్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలపై శిక్షణ ఇవ్వడం, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారా నిర్వహించబడుతాయని ఎస్పీ పేర్కొన్నారు. సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలంటూ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ సంతోష్‌కుమార్‌కు ఎస్పీ సూచించారు.



టీటీఐ భవనం పరిశీలిస్తున్న ఎస్పీ



మానసిక వ్యాధిగ్రస్తులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న వైద్యుడు

మానసిక వ్యాధిగ్రస్తులు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

- జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ

సదాశివనగర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మానసిక వ్యాధిగ్రస్తులు ప్రతీనెల వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ తెలిపారు. మంగళవారం సదాశివనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానసిక వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మానసిక వ్యాధి కేవలం మనిషి యొక్క ఆలోచన విధానాలు కుటుంబ పరిస్థితులు పరిసరాల ప్రభావం వల్ల సంక్రమిస్తుందని ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకు ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నించాలన్నారు. మానసిక వ్యాధిగ్రస్తులు ఆల్కాహాల్ మానుకోవాలని, మద్యం అధికంగా తీసుకోవడం, ఉన్నవి లేనట్లు లేనివి ఉన్నట్లు ఊహించుకోవడం, అనుమానాలు, ఒంటరిగా ఉండటం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. ప్రతీ నెల సదాశివనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానసిక వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించి మందులను అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలోని గ్రామాల మానసిక వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పరీక్షలు నిర్వహించి అవసరం మేర మందులు పంపిణీ చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఆస్మా, సైకియాట్రిక్ సోషల్‌వర్కర్ డాక్టర్ రాహుల్‌కుమార్, సీహెచ్‌వో నాగరాజు, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

వినూత్న బోధనలో విద్యాసాగరం

- ఆదర్శంగా తెలుగు ఉపాధ్యాయుడి బోధన
- పంచాయతీ కార్యదర్శి నుంచి ఎస్‌ఏ వరకు..
- విద్యార్థి కేంద్రీకృతంగా బోధన



7



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

కామారెడ్డి టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన అండర్ 17 వాలీబాల్ పోటీలకు పలువురు ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ హీరాలాల్ తెలిపారు. బాలుర విభాగంలో కామారెడ్డికి చెందిన 6, నిజామాబాద్‌కు చెందిన 7, బాలికల విభాగంలో కామారెడ్డికి చెందిన 6, బాలికల విభాగంలో 7 గురు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 16 నుంచి 18 వరకు సంగారెడ్డి జిల్లాలోని పటన్‌చెరు మైత్రిగ్రౌండ్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు స్వామిగౌడ్, అశోక్, రాజాగౌడ్, బాలయ్య, లక్ష్మణ్ రాథోడ్, సతీష్, శేఖర్, శ్రీనివాస్, మధు,నగేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు 193 దరఖాస్తులు

కామారెడ్డి టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): 2025-27 సంవత్సరానికి మద్యం దుకాణాలకు మంగళవారం వరకు మొత్తం 193 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంత్‌రావు తెలిపారు. కామారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 15 దుకాణాలకు 54, దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం 8 దుకాణాలకు 32, ఎల్లారెడ్డి పోలీసుస్టేషన్ పరిధిలో మొత్తం 7 దుకాణాలకు 25, బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 9 దుకాణాలకు 44, బిచ్కుంద పోలీసుస్టేషన్ పరిధిలో మొత్తం 10 దుకాణాలకు 38 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.



మద్యం దుకాణాలకు దరఖాస్తు చేస్తున్న దృశ్యం

బీటీ రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టాలి

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి

భిక్కనూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బీటీ రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గిద్ద హరిజనవాడకు వెళ్లే బీటీరోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోవడంతో దాని స్థానం లో నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డును పీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఈ రోడ్డు నిర్మించడానికి రూ.35.20 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. పనులను నాణ్యతతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, విండో చైర్మన్ గంగల భూమయ్య, ఇరిగేషన్ ఏఈ ఆనందం, నాయకులు పాల్గొన్నారు.

నిజాంసాగర్‌లోకి భారీగా వరద

- నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 12.662 క్యూసెక్కుల నీరు రాక
- 260.9 టీఎంసీలు మంజీరాలోకి
- 53 రోజులుగా వరద గేట్ల ద్వారా విడుదల



రెండు గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

నిజాంసాగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 53 రోజులుగా 289.84 టీఎంసీల నీరు వచ్చి చేరడంతో దిగువ మంజీరాకు 260.9.922 టీఎంసీల నీటిని మంగళవారం నాటికి విడుదల చేస్తూనే ఉన్నారు. ప్రాజెక్టులోకి 12.662 క్యూసెక్కుల వరద నీరు వస్తూనే ఉంది. ప్రాజెక్టు వీఆర్ నెంబర్ 5లోని రెండు గేట్ల ద్వారా 12.662 క్యూసెక్కుల వరద నీటిని మంజీరా నదిలోనికి వదులుతూనే ఉన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1405 అడుగుల నీటి మట్టాన్ని నిల్వ చేస్తూ ఉన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 17.802 టీఎంసీల నీటి నిల్వలు ఉంచారు. నేడు, రేపు నిజాంసాగర్ వరద గేట్లను మూసి వేయనున్నట్లు ప్రాజెక్టు నిర్వాహణాధికారులు తెలిపారు. ప్రాజెక్టులోకి ఆగస్టు 18వ నుంచి అక్టోబరు 14 వరకు వరద నీరు వస్తూనే ఉంది. 45 ఏళ్ల తరువాత 260.9.992 టీఎంసీల నీటిని మంజీరా నదిలోనికి విడుదల చేయడం ప్రాజెక్టు నిర్మాణ దశలోనే మొట్టమొదటిసారి పరిశీలకులు తెలిపారు.

క్రైం సమాచారం

స్కూల్ బస్ డ్రైవర్ నిర్లక్ష్యంతో బాలుడి మృతి

» భీమ్‌గల్ మండలంలో దుర్ఘటన


బాలుడు శ్రీకాంత్

భీమ్‌గల్ రూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): స్కూల్ బస్సు ఢీకొని బాలుడు మృతిచెందిన దుర్ఘటన మంగళవారం భీమ్‌గల్ మండలంలోని రహత్‌నగర్ పంచాయతీ పరిధిలోని పాతతండాలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. భీమ్‌గల్‌లోని కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ బస్సు డ్రైవర్ జి.మధు రోజు మాదిరిగా విద్యార్థులను ఎక్కించుకుని రావడానికి వెళ్లాడు. రహత్‌నగర్ పంచాయతీ పరిధిలోని పాతతండాలో దరావత్ శిరీష తన పెద్దకొడుకును స్కూల్ బస్సు ఎక్కించడానికి వచ్చింది. ఆమె వెంట వచ్చిన మూడు సంవత్సరాల కొడుకు శ్రీకాంత్ బస్సు ముందర ఆడుకుంటూ ఉండగా బస్ డ్రైవర్ బాలుడిని గమనించకుండా బస్సును ముందుకు నడిపించాడు. దీంతో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ బాలుడిని భీమ్‌గల్ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఆర్మూర్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. తల్లి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్ మధుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భీమ్‌గల్ ఎస్సై సందీప్ తెలిపారు. మృతి చెందిన బాలుడి తండ్రి రాజు బతుకుదెరువు కోసం ఏడాది క్రితం గల్ఫ్‌కు వెళ్లారు. బాలుడు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

భార్య గొంతుకోసి చంపిన భర్త

» వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో హత్య

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందానే అనుమానంతో గొంతుకోసి హత్య చేసిన సంఘటన మంగళవారం మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి వెంకటేశ్వర కాలనీలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గుజరాత్‌కు చెందిన జగదీష్ 40ఏళ్ల క్రితం బతుకుదెరువు కోసం ఆర్మూర్‌కి వచ్చారు. మెదక్ జిల్లాలోని పాపన్నపేట్‌కు చెందిన మమతను(33) 15ఏళ్ల క్రితం వివాహం చేసుకొని మామిడిపల్లిలో నివసిస్తున్నారు. జగదీష్ పట్టణంలోని ఒక సామిల్‌లో పనిచేస్తుండగా మమత గణపతి విగ్రహాలకు మెరుగులు దిద్దే పనిచేస్తూ.. జీవనం గడుపుతున్నారు. వీరికి పవన్, నటరాజ్ అనే కుమారులున్నారు. కొద్ది రోజులుగా మమత వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో తరచూ ఇంట్లో గొడవలు జరిగేవి. సామిల్‌లో పని ముగించుకొని ఇంటికి వచ్చిన జగదీష్ భార్యతో తగవుపడి ఆగ్రహంతో విచక్షణ కోల్పోయి కత్తితో గొంతును కోసి చంపాడు. అనంతరం పక్కింటి వారికి తన భార్యను కత్తితో చంపానని పోలీసులకు తెలియజేయాలని సూచించాడు. దీంతో ఘటనాస్థలానికి ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, ఎస్సైలు రమేష్, వినయ్ చేరుకొని పరిశీలించారు. జగదీష్‌ను అదుపులోకి తీసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మిలటరీ ఆఫీసర్‌గా తిరిగొస్తా..

» అదృశ్యమైన విద్యార్థి.. రాసిన లేఖ హల్‌చల్

బోధన్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాల నుంచి సోమవారం ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న అర్జున్ అనే విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, స్నేహితులు తోటి విద్యార్థులు ఆందోళన పడ్డారు. తల్లిదండ్రులతో పాటు సంఘటన ఫిర్యాదుతో పోలీసులు అర్జున్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మరో పక్క అదృశ్యమైన విద్యార్థి తన స్నేహితుడికి ఓ లేఖను అందించాడు. సైనిక శిక్షణ కోసం వెళ్తున్నానని ఐదేళ్ల తర్వాత మిలటరీ ఆఫీసర్‌గా తిరిగి వస్తానని స్నేహితుడికి 2పేజీల లేఖ ఇచ్చాడు. ఆ లేఖను తల్లిదండ్రులకు ఇవ్వాలని కోరాడు. అదృశ్యమైన విద్యార్థి బోధన్ బస్టాండ్ నుంచి నాందేడ్ బస్సు ఎక్కినట్లు సీసీ ఫుటేజీలో గుర్తించామని, త్వరలో విద్యార్థిని పట్టుకుంటామని పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. విద్యార్థి లేఖ హల్‌చల్ అవుతోంది.

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

భిక్కనూరు,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): జంగంపల్లికి చెందిన యువకుడు మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు మంగళవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన తిప్పనబోమిన నితిన్(21) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది తల్లిదండ్రులకు ఫోన్‌చేసి తనకు బతకాలని లేదని.. చేనులో చెట్టుకు ఉరేసుకుంటున్నానని చెప్పి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో పడి మహిళ మృతి

బాన్సువాడరూరల్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తబాద్ సంతోష్‌నగర్ తండాకు చెందిన ధరావత్ అంగూరి(49) సోమవారం రాత్రి కాలకృత్యాలు తీర్చుకోవడానికి నిజాంసాగర్ 8వ డిస్ట్రిబ్యూటర్ కాలువ వైపు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు బంధువుల వద్ద, చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోయింది. మంగళవారం చాకలి సాయిలు పొలం వద్ద కాలువలో ఆమె మృతదేహం కనపడటంతో పోలీసులు బయటకు తీశారు. మృతురాలి భర్త హరిసింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అత్యాచారం కేసులో నిందితుడికి జైలు

కామారెడ్డిటౌన్,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కన్న కూతురుపై అత్యాచారం చేసిన కేసులో తండ్రికి న్యాయమూర్తి జైలుశిక్షతో పాటు రూ.30 వేల జరిమానా విధించినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. బాన్సువాడలోని ఓ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు ఈ ఏడాది సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో స్వగ్రామానికి వెళ్లారు. సెలవుల అనంతరం 3రోజుల తర్వాత ఓ విద్యార్థిని బడికి హాజరైంది. అదేరోజున ఆ విద్యార్థినిని మెడికల్ చెకప్ కోసం హాస్పిటల్‌కు పంపించమని ఆమె బాబాయ్ కోరారు. పాఠశాల హెడ్ మాస్టర్, మరో క్లాస్ టీచర్ ఆ విద్యార్థిని గదిలోకి పిలిచి అడిగినప్పుడు సెలవులకు స్వగ్రామానికి వెళ్లినప్పుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో తండ్రి అనుచితంగా ప్రవర్తించాడని తెలిపింది. దీంతో హెడ్‌మాస్టర్ బాన్సువాడ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేయగా కేసు నమోదుచేసుకుని దర్యాప్తు ప్రారంభించామని ఎస్పీ తెలిపారు. విచారణలో బాధితురాలి తండ్రిని నేరస్థుడిగా గుర్తించి పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన న్యాయమూర్తి వరప్రసాద్ నిందితుడికి 7ఏళ్ల జైలు, రూ.30వేల జరిమానా విధించారన్నారు. విచారణ చేపట్టిన అధికారులు, ప్రాసిక్యూటర్‌లను ఎస్పీ అభినందించారు.

దొంగతనం కేసులో ఒకరికి ఏడాది..

మెండోర,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): దొంగతనం కేసులో నెహ్రూనగర్ కాలనీకి చెందిన శ్యామ్‌కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ ఆర్మూర్ కోర్టు మెజిస్ట్రేట్ సరళరాణి తీర్పుఇచ్చారని ఎస్ఐ సుహాసిని తెలిపారు. మే నెలలో నమోదైన దొంగతనం కేసులో నిందితుడికి ఏడాది పాటు జైలు శిక్ష తీర్పు రావడానికి సహకరించిన పీపీ రామకృష్ణ, ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై సుహాసిని, కోర్టు కానిస్టేబుల్ రాజును సీపీ సాయిచైతన్య అభినందించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో..

మాక్లూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాన్ని నడిపిన మామిడిపల్లికి చెందిన ఒకరిని పట్టుకుని కోర్టులో హాజరుపర్చామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. అతడికి జిల్లా కోర్టు న్యాయమూర్తి 2 రోజులు జైలుశిక్ష విధించినట్లు ఎస్సై వివరించారు.

సుభాష్‌నగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన సయ్యద్ ఇసాక్‌ను కోర్టుముందు హాజరుపర్చగా 2రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై ఎం.గంగాధర్ తెలిపారు. వర్నిచౌరస్తా వద్ద ఈనెల 13న డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యం తాగి బండి నడుపుతున్నందుకు కోర్టుముందు హాజరుపర్చగా మెజిస్ట్రేట్ జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

న్యూసెన్స్ చేసిన వ్యక్తికి..

సుభాష్‌నగర్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి):5వ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీతారాంనగర్ కాలనీకి చెందిన సుధాకర్‌కు 7 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో గంగాధర్ తెలిపారు. సుధాకర్ న్యూసెన్స్ చేయడంతో కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ తీర్పునిచ్చారన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నేత మృతి

వర్ని, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): వడ్డేపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పుల్లయ్య మంగళవారం అనారోగ్యంతోమృతి చెందారు. ఆయన అంత్యక్రియలకు పార్టీ శ్రేణులు రూ.10వేలను కుటుంబీకులకు అందజేశారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చర్యలు

ముప్కాల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మహిళలు, విద్యార్థులు వారి పట్ల ఎవరైనా ఈవ్‌టీజింగ్ చేసినా, అసభ్యకరంగా ప్రవర్తించినా షీటీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజన్ షీటీం పోలీసులు విగ్నేష్, సుమతి సూచించారు. మంగళవారం బాల్కొండలోని శాంబవి హైస్కూల్‌లో సైబర్ క్రైంపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు, ఉద్యోగినులు, మహిళలు వేధింపులకు గురైతే సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈవ్‌టీజింగ్‌కు గురైన వారు భయపడకుండా షీటీం నెంబర్ 8712659795, డయల్ 100కు తమకు సమాచారం ఇవ్వాలన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా షీటీంకు ఫిర్యాదు చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ మధుసూదన్‌రాజ్, కరస్పాండెంట్ రవీన్‌ప్రసాద్, హెచ్‌ఎం ఇంద్రాణి, వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ఏఎస్ఐ రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఎస్‌హెచ్‌వోకు ఫిర్యాదుచేస్తున్న ప్రెస్ క్లబ్ సభ్యులు

కానిస్టేబుల్‌లపై చర్యలు తీసుకోవాలి

ఆర్మూర్ టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌లు దినేష్, అశోక్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్‌హెచ్‌వో సత్యనారాయణకు మంగళవారం ఆర్మూర్ ప్రెస్‌క్లబ్, నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులు ఫిర్యాదు చేశారు. విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులపై పెర్కిట్‌లో అవహేళన చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. ప్రతిసారి జర్నలిస్టులను చులకన చేస్తూ.. తమ విధులకు ఆటంకం కలిగిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చౌల్ సందీప్, నవనాథపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పార్దెం సంజీవ్, సీనియర్ జర్నలిస్టులు పద్మరావ్, శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, మురళి, నరేందర్, మనోహర్, క్రాంతికుమార్, చరణ్‌గౌడ్, మహిపాల్, గణేష్ పాల్గొన్నారు.


కోటగిరి జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న ఎస్ఐ సునీల్

వ్యసనాలకు దూరంగా ఉండాలి

కోటగిరి,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా తమ జీవితాలను కాపాడుకోవాలని ఎస్ఐ సునీల్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేస్తుందన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. స్మార్ట్ ఫోన్‌లు వచ్చాక సైబర్ నేరాల సంఖ్య పెరిగిందన్నారు. అపరిచిత వ్యక్తులు పంపే లింక్‌లను ఓపెన్ చేయవద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికి ఇవ్వకూడదని సూచించారు. సైబర్ నేరానికి గురైతే 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలని, నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఖైసర్ పాషా, అధ్యాపకులు దత్తాత్రి, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పుట్ట ఎల్లమ్మ బోనాలు


మెండోరాలో బోనాలు ఊరేగిస్తున్న గౌడ సంఘం సభ్యులు

మెండోర , అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి):మండలకేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన రేణుకా మాత, పుట్ట ఎల్లమ్మ తల్లి బోనాలు మంగళవారంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా వారం నుంచి కొనసాగుతున్న ఉత్సవాలు మంగళవారం చివరి రోజు కావడంతో గౌడ సంఘం సభ్యులు వందలాదిగా తరలివచ్చి పెద్దఎత్తున బోనాలతో రేణుక పుట్ట ఎల్లమ్మ తల్లి ఆలయానికి బయల్దేరి వెళ్లారు. పోతరాజుల విన్యాసాలు, గౌడ శెట్టి కుటుంబాల సంప్రదాయాల ప్రకారం బోనాలు సమర్పించారు. అనంతరం ఎల్లమ్మ కళ్యాణం, నాగవెల్లి కట్నాలు, మేక గావు పట్టి కార్యక్రమాలు నిర్వహించారు.

నేటి నుంచి ఉత్సవాలు

డొంకేశ్వర్, అక్టోబరు14(ఆం ధ్ర జ్యోతి): మండలకేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రాజరాజేశ్వరస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 3రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. కార్యక్ర మాలకు భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు కోరారు.

కుమ్మన్‌పల్లిలో బోనాలు

సాలూర,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుమ్మన్‌పల్లిలో మంగళవారం పోచమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలందరూ బోనాలతో పోచమ్మ ఆలయానికి తరలివెళ్లారు. అమ్మవారికి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.


ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

కులగణన సర్వే డబ్బులు చెల్లించాలి

కోటగిరి,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టి తర్వాత వివరాలు ఆన్‌లైన్ చేసిన వారికి డబ్బులు చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట వారు మంగళవారం నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. కులగణన సర్వేలో వచ్చిన దరఖాస్తులు ఆన్‌లైన్ చేసేందుకు నిరుద్యోగ యువకులను పెద్దఎత్తున వినియోగించుకున్నారని పేర్కొన్నారు. సర్వేలో ఒక్కో దరఖాస్తుకు రూ.50 ఇస్తామని చెప్పిందని, ఒక్కో యువకుడికి సుమారు రూ.10వేలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. ఏడాది గడుస్తున్నా చెల్లించకపోవడం సమంజసమని కాదన్నారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గంగాప్రసాద్‌గౌడ్, సంతోష్, గౌతం, సమీర్, అరవింద్, మహేష్ రెడ్డి, సందీప్, యోగేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

బాల్కొండ అభివృద్ధికి నిధులివ్వండి


సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న సునీల్

మోర్తాడ్,అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ వినతి పత్రం అందజేశారు. పూర్తయిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, మంజూరైన పనుల శంకుస్థాపనకు పర్యటించాలని కోరారు.

ప్రజలు ఓటును అమ్ముకోవద్దు

» అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టండి
» బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి


చెక్కులు ఇస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): ఓటు వజ్రాయుధమని, స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు ఓట్లను అమ్ముకోకుండా అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. అన్నివర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి తక్కువ దోపిడీ ఎక్కువ జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతం పెరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో పథకాల అమల్లో బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులతో బేరసారాలు చేసుకున్నారని, కాంగ్రెస్ ప్రతి అర్హుడికి ఏం ఆశించకుండా ఫలాలను అందిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు అభివృద్ధికి ఆదర్శమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటికి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు కమీషన్ దందా నిర్వహిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, తహసీల్దార్ విఠల్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాషామొయినోద్దీన్, బాబా, శరత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రవి, నాగేశ్వర్‌రావు ఉన్నారు.

అటవీ రక్షణలో నిర్లక్ష్యం వహించొద్దు


రావుట్ల రేంజ్‌లో అటవీ భూములను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారి రాజశేఖర్

సిరికొండ,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): అడవుల రక్షణలో, విధి నిర్వహణలో అజాగ్రత్తగా వ్యవరించకూడదని రాష్ట్ర విజిలెన్స్ డీఎఫ్‌వో రాజశేఖర్ పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. సిరికొండ అటవీ శాఖ రేంజ్ పరిధిలో ఆక్రమణకు గురైన అటవీ భూములను మంగళవారం ఆయన తనిఖీచేశారు. రావుట్ల సెక్షన్‌లోని ఆక్రమణకు గురైన అటవీ భూమిని ఆయన తనిఖీ చేసి, ఎన్ని హెక్టర్ల భూమి ఆక్రమణకు గురైందని, ఎన్ని కేసులు నమోదు చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పిప్రి బీట్‌లో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ సందర్శించిన డీఎఫ్‌వో రాజశేఖర్ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎఫ్‌ఆర్‌వో వీరేశం, డిప్యూటీ ఆర్‌వో శశిధర్, రేంజ్ అధికారి రవీందర్, డిప్యూటీ రేంజ్ అధికారి గంగారాం, బీట్ అధికారి శ్రీనివాసులు ఉన్నారు.

స్పందించారు.. రోడ్డును బాగు చేయించారు

కొండూరు వీడీసీ ఔదార్యం


రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న కొండూరు వీడీసీ సభ్యులు

సిరికొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కొండూర్ పక్కనున్న కప్పల వాగులో రోడ్డుకు వీడీసీ సభ్యులు మరమ్మతులు చేయించడంతో రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఆగస్టు 28న భారీ వరదకు రోడ్డంతా కోతకు గురైంది. అప్పటి నుంచి కొండూర్‌కు చెందిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు స్పందించి తాత్కాలికంగా నడిచేలా రోడ్డును బాగుచేయించారు. దీంతో రాకపోకలు మొదలయ్యాయి. దారి బాగు చేయించడం పట్ల కొండూర్ గ్రామస్థులను ప్రయాణికులు, వివిధ గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.

నగరంలో పేకాట స్థావరంపై దాడి

సుభాష్ నగర్, అక్టోబర 14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. సుభాష్ నగర్ లోని ఎర్ర గుంట కాలనీ రవితేజ మెస్ వెనకాల డబ్బులు పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు దాడి చేయగా వారి నుంచి రూ.17,250, 6 సెల్ ఫోన్లు, రెండు బైకులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు మూడవటం ఎస్ఐ హరిబాబు తెలిపారు. మూడో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పేకాట ఆడినట్టు తెల్సితే ఎస్సై 8712659839 నంబర్ కు లేదా 100కి ఫోన్ చేసి తెలపాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు

ఇంట్లో కలహాలతో యువకుడి ఆత్మహత్య

సుభాష్‌నగర్, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల గాయత్రీ నగర్ లో ఇంట్లో కలహాలతో మోతుకూరి కిషోర్ కుమార్ (39) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఇటీవల కాలంలో ఇంట్లో తండ్రితో, భార్యతో నిత్యం గొడవలు జరుగుతుండడంతో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని కిషోర్ కుమార్ ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్సై తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నిషేధిత చైనా మాంజా పట్టివేత

సుభాష్ నగర్, అక్టోబర 14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత చైనా మాంజాను పట్టుకున్నట్లు రెండో టౌన్ ఎస్ఐ సయ్యద్ ముజాహిద్ తెలిపారు . నగరంలోని ఆజాం రోడ్ లో గల సబా కైట్ షాప్ లో తనకి నిర్వహించడంతోపాటు కారును తనిఖీ చేయగా రతన్ వినోద్ , జహీరుద్దీన్ షారుకి అనే వ్యక్తులు నిషేధించిన చైనా మాంజాను అమ్మకానికి తెచ్చినట్లు తెలుపగా చైనా మాంజాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. చైనా మాంజా విలువ రూపాయలు 15,770 రూపాయలు ఉంటుందని కారణం స్వాధీనం చేసుకుని సుమోటో కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. నిషేధిత మంజా వల్ల సామాన్య ప్రజలు నోరులేని జీవాలు పక్షులకు హాని జరుగుతుందని సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్టు ఎస్సై తెలిపారు.

వర్మి కంపోస్ట్ తయారు చేయాలి

మోస్రా,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): తడ్డి, పొడి చెత్త వేరు చేసి మురిగిన మట్టితో వర్మి కంపోస్ట్ తయారు చేయాలని డీఎల్‌పీవో నాగరాజు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని డంపింగ్ యార్డ్‌ను డీఎల్‌పీవో మంగళవారం పరిశీలించారు. అదేవిధంగా ఇనుము, రాగి, వంటి వస్తువులను వేరు చేసి ప్లాస్టిక్ కవర్‌లను కాల్చేయాలన్నారు.

అనుమతి లేని దుకాణాలపై చర్యలు

ఆర్మూర్ టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలో టపాకాయల దుకాణాలు అనుమతి లేకుండా పెడితే చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. దుకాణాలను ఖాళీ ప్రదేశంలో పెట్టుకోవాలన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

రెంజల్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు మంగళవారం మాజీ జడ్పీటీసీ సభ్యుడు నాగభూషణంరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో సాయిబాబాగౌడ్, జావీదోద్దీన్, శ్రీను, సాయాగౌడ్, వెంకటి,ఆనంద్,మోహన్ తదితరులున్నారు.

మోర్చాల అధ్యక్షుల ఎన్నిక

ఆర్మూర్‌టౌన్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): పట్టణంలో బీజేపీకి సంబంధించిన వివిధ మోర్చాల అధ్యక్షుల ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. బీజేవైఎం పట్టణాధ్యక్షుడిగా ఉదయ్‌గౌడ్, దళిత మోర్చాకు రాజశేఖర్, కిసాన్ మోర్చాకు లింగంను నియమించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు బాలు, జిల్లాకార్యదర్శి వేణు, మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ జీవీ నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,రాజు, శ్రీనివాస్, తదితరులున్నారు.

తొర్తిలో పోలీసు పికెట్

ఏర్గట్ల,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి):తొర్తిలో మంగళ వారం పోలీసులు పికెటింగ్ నిర్వహించారు. గ్రామంలో 2వర్గాలకు జరిగిన సంఘటన దృష్ట్యా పలువురిపై అట్రాసిటీ కేసు నడుస్తుండటంతో ఘర్షణ వాతావరణం నెలకొనకుండా ఎస్సై రాజేశ్వర్ ముందస్తు చర్యలు చేపట్టారు.

క్రీడా దుస్తుల వితరణ

మోర్తాడ్ ,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులకు దేవరాజు రూ.5వేల క్రీడాదుస్తులను అందజేశారు. ఆయనకు హెచ్‌ఎం ప్రభాకర్, పీడీ శ్యాం, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ అధికారుల పొలంబాట

ఆర్మూర్ ,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి):ఫత్తేపూర్‌లో మంగళవారం విద్యుత్‌అధికారులు పొలం బాట నిర్వహించారు. డీఈ రమేష్, ఏడీఈ శ్రీనివాస్, ఏఈ మౌనికరెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

» కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

సిరికొండ,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని చీమన్‌పల్లి మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతి గదులను, కిచెన్, టాయిలెట్స్‌ను పరిశీలించారు. కిచెన్, టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉండడం పట్ల అసంతృప్తి వ్యక్తంచేశారు. నిర్వహణ తీరును చక్కదిద్దాలని, విద్యార్థులకు సదుపాయాలు ఉంచాలన్నారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు.

18న బంద్

నవీపేట,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఈనెల 18న జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ సామాజిక పోరాట సమితి వ్యవస్థాపక, అధ్యక్షులు సంతోష్ కోరారు. మంగళవారం మండలకేంద్రంలో జరిగిన ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ జనాభా అనుగుణంగా రిజర్వేషన్ ఫలితాలు అందడం లేదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న హెచ్‌ఎం నరేందర్

ఆర్మూర్ , అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీనిత్ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం నరేందర్, పీడీ రాజేష్ తెలిపారు. ఇటీవల జిల్లాకేంద్రంలో జరిగిన అండర్ -14 సబ్‌జూనియర్ కబడ్డీ పోటీలలో శ్రీనిత్ ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి సంగారెడ్డిలో జరుగనున్న సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

మార్చ్‌ఫాస్ట్‌లో నలంద విద్యార్థుల ప్రతిభ


మార్చ్‌ఫాస్ట్‌లో బహుమతి పురస్కారంతో నలంద విద్యార్థులు

పెర్కిట్ ,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండల స్థాయి క్రీడల్లో మామిడిపల్లి నలంద పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. జిల్లాపరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రతిభ చూపారని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాన్ని పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్ అభినందించారు. మార్చ్‌ఫాస్ట్‌లో పొందిన ఈ పురస్కారం భవిష్యత్తులో పలు ఈవెంట్లలో రాణించడానికి విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని వారు పేర్కొన్నారు.


పార్టీ కండువా వేసి స్వాగతిస్తున్న నాయకులు

బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

పెద్దకొడప్‌గల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల వేళ గ్రామీణ స్థాయిలో వివిధ రాజకీయ పార్టీలలో చేరికల పర్వం కొన సాగుతోంది. మండలంలోని విఠల్‌వాడీ గ్రామానికి చెందిన బీజేపీ మోర్చ అధ్యక్షుడు మారుతి మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మారుతికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిప్ప మోహన్, మల్లప్ప పటేల్, మొగులాగౌడ్, సంతోష్‌దేశాయ్, బస్వరాజ్ దేశాయ్, శంకర్ పటేల్, విజయ్, రవీందర్, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న అధికారులు

మెనూ ప్రకారం భోజనం అందించాలి

పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): మండలవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన ఏజెన్సీలు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి కిషన్ సూచించారు. మండలంలోని బేగంపూర్ తాండ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏజెన్సీలు విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. శుచి,శుభ్రత పాటించాలన్నారు. అంతకు ముందు బేగంపూర్ తాండలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు వేయించారు. లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు అరుణజ్యోతి, పంచాయితీ కార్యదర్శి ఇందల్ పాల్గొన్నారు.


ఏవోకు వినతి పత్రం అందజేస్తున్న బీకేఎస్ నాయకులు

కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి

పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన సోయా పంట చేతికి వచ్చిందని, ప్రభుత్వం వెంటనే సోయా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలని మండల భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు మండల వ్యవసాయాధికారికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతం పంట చేతికి వచ్చిందని, అకాల వర్షం రైతులను వెంటాడుతున్నందున ప్రభుత్వం ఈ విషయంలో స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీకేఎస్ పెద్ద కొడప్‌గల్ గ్రామ అధ్యక్షుడు కుమార్‌సింగ్, మండల కార్యదర్శి రాజు యాదవ్, సహాయ కార్యదర్శి మల్లిఖార్జున యాదవ్, జక్కుల అంజిరాం, బాన్సువాడ డివిజన్ సభ్యులు సంజీవ్ రెడ్డి, అఫ్రోజ్, జక్కుల శివరాం తదితరులు పాల్గొన్నారు.

వినూత్న బోధనలో విద్యాసాగరం


సందేహాలను నివృత్తి చేస్తున్న దృశ్యాలు

- ఆదర్శనీయంగా తెలుగు ఉపాధ్యాయుడి బోధన
- పంచాయతీ కార్యదర్శి నుంచి ఎస్.ఏ వరకు..
- విద్యార్థి కేంద్రీకృతంగా బోధన

బాన్సువాడటౌన్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తి అంటే కేవలం పాఠాలు చెప్పడమే కాదు, భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దడమని ఆయన నమ్మిన సిద్ధాంతం. తాను నమ్ముకున్న సిద్ధాంతాన్నే ఆచరణలో పెడుతూ, తెలుగు భాష మాధుర్యాన్ని నేటి విద్యార్థులకు రుచి చూపిస్తూ వినూత్న విధానంలో విద్యాబోధన చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు గాంధారి మండలం గండిపేట్ గ్రామానికి చెందిన తెలుగు భాషాపండితుడు విద్యాసాగర్. వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావం, బోధన పట్ల చూపే సృజనాత్మకత నేటి విద్యార్థులకు, ఉపాధ్యాయ లోకానికి ఆదర్శనీయం.


విద్యార్థులతో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న దృశ్యం

విద్యాభ్యాసం ఇలా..

గండిపేట్‌కు చెందిన ఉప్పు లక్ష్మణ్, అనసూయ దంపతుల కుమారుడు విద్యాసాగర్. చిన్ననాటి నుంచే ఉపాధ్యాయ వృత్తిపై మక్కువ పెంచుకొని, నేడు ఆయనే ఓ ఉపాధ్యాయుడిగా ఎదిగి ఉత్తమ బోధనతో ఆదర్శంగా నిలుస్తున్నారు. 1 నుంచి 10వ తరగతి వరకు గండిపేట్‌లో, ఇంటర్ బాన్సువాడలో, డీఎడ్ బిచ్కుందలో, అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తిచేశాడు. శ్రీ వెంకటేశ్వర కళాశాలలో బీఎడ్ పూర్తిచేశారు. 2018లో జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా అడుగుపెట్టారు. కానీ విద్యారంగం పట్ల మక్కువతో 2019లో ఎస్టీటీగా ఉద్యోగం సాధించారు. సంగారెడ్డి జిల్లాఫత్తేపూర్ పాఠశాలలో విధులు నిర్వర్తించారు. తాజాగా 2024 డీఎస్సీలో స్కూల్‌అసిస్టెంట్ (తెలుగు) ఉద్యోగాన్ని సాధించి బీర్కూర్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నారు.

విద్యార్థి కేంద్రీకృత బోధనే ప్రత్యేకత

విద్యార్థి కేంద్రీకృత విద్య నేటి విద్యకు మూలస్తంభం



లాంటిది. ఈ సూత్రాన్నే విద్యాసాగర్ తన బోధనలో అమలు చేస్తున్నారు. కేవలం పాఠ్యాంశాలు చెప్పడమే కాకుండా కృత్యాలు, సృజనాత్మకతలను మేళవించి వినూత్న పద్ధతిలో భోధనను మరింత ఆహ్లాదభరితం చేస్తున్నారు. తరగతి గదిని ప్రయోగశాలగా, నూతన ఆలోచనలకు వేదికగా మారుస్తూ విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్నాడు. విద్యార్థులతో మమేకమై ఆటపాటలతో తెలుగుపై విద్యార్థులకు ఆసక్తి కలిగేలా, భాషపై పట్టు సాధించేలా వినూత్న రీతిలో బోధన చేస్తున్నారు. ఈక్రమంలోనే 2024లో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు దక్కింది. పాఠ్యాంశాలను కేవలం పాఠాల రూపంలోనే కాకుండా కథలు, కవితలు, నాటకాల వంటి సృజనాత్మకత కృత్యాల ద్వారా తెలుగు భాషాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నాడు. ఇన్‌స్టాగ్రాం వంటి సామాజిక మాధ్యమాల్లోనూ తన బోధనకు సంబంధించి వీడియోలను అప్‌లోడ్ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

కారు ఆపి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే

బాన్సువాడటౌన్ , అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం తెలంగాణ తిరుమల ఆలయానికి అభివృద్ధి పనుల నిమిత్తం బయలుదేరారు. ఈ క్రమంలో మార్గ మధ్యలో ఎస్‌ఆర్‌ఎన్‌కే డిగ్రీ కళాశాల వద్ద రహదారిపై విద్యార్థులు బస్సు కోసం నిరీక్షణ చేస్తున్నారు. అది గమనించిన ఆయన తక్షణమే కారు ఆపి విద్యార్థులు రహదారిపై ఎందుకు నిలబడ్డారని ప్రశ్నించారు. సమయానికి బస్సులు రాకపోవడంతో నిత్యం ఇదే పరిస్థితి ఉందని, దీంతో కళాశాలకు వెళ్లాలంటేనే ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన పోచారం వెంటనే డిపో మేనేజర్ రవికుమార్‌తో ఫోన్లో మాట్లాడి విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసు నడపాలని ఆదేశించారు. తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


ఫోన్లో డిపో మేనేజర్‌తో మాట్లాడుతున్న దృశ్యం

సైబర్ నేరాలపై అవగాహన

ఇందల్వాయి, అక్టోబరు14, (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని డిచ్‌పల్లి సీఐ వినోద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల నిర్మూలన, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ నంబర్ అడిగితే చెప్పవద్దని, సైబర్ నేరానికి గురై డబ్బులు పోగొట్టుకుంటే గంటలోపు 1930 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎండీ షరీఫ్, మోడల్ స్కూల్ హెచ్ఎం దశరథ్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు న్యాయచైతన్య సదస్సు

మద్నూర్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దఎక్లారా బాలికల గురుకుల పాఠశాల, మద్నూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో నేడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సంస్థ వాలంటీర్ సురేష్, అశోక్ తెలిపారు. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి.నాగరాణి, బిచ్కుంద కోర్టు జడ్జి వినీల్ కుమార్ వస్తున్నట్లు వెల్లడించారు.


మొక్కలను నాటుతున్న అధికారులు

చెట్ల పెంపకమే భవిష్యత్తుకు బహుమతి

సుభాష్‌నగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): చెట్ల పెంపకమే భవిష్యత్తు తరాలకు అందించే గొప్ప బహుమతి అని భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో మంగళవారం సీబీసీ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించడం అందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. విద్యార్థులంతా అమ్మపేరు మీద ఓ మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. మొక్క నాటడమే కాకుండా ప్లాంట్ ఫర్ మదర్ హ్యాష్ ట్యాగ్‌లను విని యోగించి సామాజిక మాధ్యమాల్లో పంచుకో వాలన్నారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా.రామ్మోహన్‌రెడ్డి, ఎన్‌సీసీ ఆఫీస ర్ డా.ఎం.రామస్వామి, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ అసిస్టెంట్ రషీద్ పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌజ్

దర్పల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ధర్పల్లి ఎస్సై కళ్యాణి అన్నారు. మంగళవారం మండల పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లోగల వివిధ భాగాలను విద్యార్థులకు వివరించారు.

జిల్లాకు ఆరుగురు కొత్త ఎంపీడీవోలు

నిజామాబాద్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాకు ఆరుగురు కొత్త ఎంపీడీవోలను కేటాయించారు. ఇటీవల గ్రూప్-1లో ఎంపికైన వారికి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న మండలాలకు ఎంపీడీవోలుగా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ముందుగా వారికి మండలాలు కేటాయించి అనంతరం రెండు వారాల శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లాలో ఇదివరకు 27 మండలాలు ఉండగా కొత్తగా ఆలూర్, డొంకేశ్వర్, సాలూర, పోతంగల్ మండలాలు ఏర్పడ్డాయి. మొత్తం 31 మండలాలకు గాను ప్రస్తుతం 21 మండలాలకు రెగ్యూలర్ ఎంపీడీవోలు ఉండగా 6 మండలాలకు ఇంచార్జి ఎంపీడీవోలు ఉన్నారు. కొత్తగా ఏర్పడిన 4 మండలాలకు ఇంకా ప్రభుత్వం ఎంపీడీవోల కేటాయింపు చేయకపోవడంతో ఆ మండలాల్లో ఇంచార్జి అధికారులే పరిపాలన నిర్వహిస్తున్నారు. కోటగిరి, మోస్రా, సిరికొండ, ధర్పల్లి, జక్రాన్‌పల్లి, ముప్కాల్ మండలాలకు ప్రస్తుతం సూపరింటెండెంట్‌లు, ఎంపీవోలు ఇంచార్జిలుగా వ్యవహరిస్తుండగా ఆ మండలాలకు కొత్త ఎంపీడీవోలను కేటాయించారు. త్వరలో వీరు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకం


లోగో ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

సుభాష్‌నగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నవంబర్ 20, 22వ తేదీల్లో నిర్వహించనున్న ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభల లోగోను మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు. ఫెడరేషన్ నాయకులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహంలో మంగళవారం కలిసి సభకు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజానికి అవసరమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, మానవీయ విలువలు విద్య ద్వారానే అందుతాయని తెలిపారు. విద్య ద్వారానే దేశాభివృద్ధికి బాటలు వేయవచ్చని అన్నారు. అభివృద్ధిలో విద్యార్థుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఏఐఎస్‌ఎఫ్ పోరాటాలు అభినందనీయమని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అంతిరెడ్డి రాజరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగేష్‌రెడ్డి, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పి.సుధాకర్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా కార్యదర్శి రఘురాం, సహాయ కార్యదర్శి కుశాల్, జిల్లా ఉపాధ్యక్షుడు సుబోద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు అండర్-19 టేబుల్ టెన్నిస్ ఎంపికలు

సుభాష్‌నగర్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): అండర్-19 టేబుల్ టెన్నిస్ ఎంపికలను ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో ఉదయం 11 గంటల నుంచి ఈ ఎంపికలను నిర్వహిస్తామన్నారు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు కోచ్ వినయ్‌సాగర్ 9441707080 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

18న అండర్-19 రెజ్లింగ్ జట్లు

ఈ నెల 18వ తేదీన బాలబాలికల రెజ్లింగ్ జట్ల ఎంపికలను నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ మంగళవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో ఈ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిగతా వివరాల కోసం రుద్రూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ సంతోషిని సంప్రదించాలని తెలిపారు.


సదస్సులో మాట్లాడుతున్న వైద్యులు

సీపీఆర్‌పై అవగాహన

బాన్సువాడటౌన్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎంసీహెచ్ ఆసుపత్రిలో మంగళవారం వైద్యులు సీపీఆర్‌పై నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుండె పనిచేసే విధానం, ఎలాంటి సమయాల్లో సీపీఆర్ నిర్వహించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.విద్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.విజయలక్ష్మి, ఆర్ఎంవో సుజాత, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.


ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

విడతల వారీగా బిల్లులు

పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 14 , (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండలంలోని గుండూరు గ్రామంలో ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం ఇళ్ల నిర్మాణం చేసుకుంటే విడతల వారీగా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలలో జమ చేస్తామని తెలిపారు. దీంతో పాటుగా అదనంగా ఐకేపీ నుంచి వడ్డీ లేకుండా రూ.లక్ష రుణం అందజేస్తామని చెప్పారు. ప్రస్తుతం వానాకాలం ముగిసినందున ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నాగ్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

సుద్దపల్లిలో సీపీఆర్ వారోత్సవాలు

ఇందల్వాయి, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): సుద్దపల్లి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో మంగళవారం సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. గుండె ఆగిపోయే క్రమంలో గోల్డెన్ హవర్‌లో సీపీఆర్ ద్వారా వ్యక్తి ప్రాణాన్ని ఎలా కాపాడాలని జిల్లా ఎపిడమిక్ సెల్ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ వెంకటేష్, విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తి స్పృహ కోల్పోయిన వెంటనే వ్యక్తిని సురక్షిత ప్రదేశంలో పడుకోబెట్టి, పల్స్ చూసి ఛాతిపై 30 సార్లు నొక్కాలని తెలిపారు.జిల్లా ఆరోగ్య బోధకులు వేణుగోపాల్, ఆర్‌బీఎస్‌కె డా.తహీమీనా, ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ నళిని, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, రాజేందర్, ఎంఎల్‌హెచ్‌పీ మలేహ సుల్తానా, వెంకట్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, వనిత, పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

ఇందూరు కుర్రోడి డబుల్ సెంచరీ

సుభాష్‌నగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో జరుగుతున్న లీగ్ మ్యాచ్‌లో జిల్లా క్రికెట్ క్రీడాకారులు సెంచరీలతో అదరగొట్టారు. మంగళవారం జై భగవతీతో జరిగిన 2 రోజుల మ్యాచ్‌లో నిజామాబాద్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా ఓపెనర్‌గా అజిత్‌రాజా బ్యాటింగ్ ప్రారంభించి డబుల్ సెంచరీ సాధించారు. 233 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. అదేవిధంగా 4వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన విక్రాంత్ 114 పరుగులు చేశాడు. నిజామాబాద్ జట్టు 3 వికెట్లు కోల్పోయి 425 పరుగులు చేసింది. ఈ మేరకు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు బ్యాట్స్‌మెన్‌లను అభినందించారు.

మద్యం దుకాణాలకు 262 దరఖాస్తులు

సుభాష్‌నగర్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లాలోని 102 మద్యం దుకాణాలకు 262 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం 30 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 36 మద్యం దుకాణాలకు 100, బోధన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 18 దుకాణాలకు 44, ఆర్మూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 25 దుకాణాలకు గాను 61, భీంగల్ స్టేషన్ పరిధిలో 12 దుకాణాలకు 32, మోర్తాడ్ స్టేషన్ పరిధిలో 11 దుకాణాలకు 25 దరఖాస్తులు వచ్చాయన్నారు. మూడు రోజులే దరఖాస్తులకు అవకాశం ఉండటంతో అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

17న బాసరలో ఉత్సవాలు

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బాసరలోని శృంగేరి శంకరమఠం శ్రీలలిత చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠాపన, కుంభాభిషేకం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. మంగళవారం బాసరలో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. అక్టోబర్ 17 నుంచి మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు జరుగుతాయన్నారు. 19న జరిగే కుంభాభిషేక పూజలకు జగద్గురు విధుశేఖర భారతి స్వామి హాజరవుతారని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాజేందర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు హరిప్రసాద్, సుధాకర్, వెంకటేష్, గోపాల్, సంతోష్, అభిషేక్, సతీష్ రావు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త


రఘునాథ ఆలయంలో కళ్యాణ దృశ్యం

వైభోగం రాములోరి కల్యాణం

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 14 , (ఆంధ్రజ్యోతి): వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలు, భక్తుల రామనామ స్మరణలతో సీతారాముల కళ్యాణం వైభవంగా సాగింది. జిల్లా కేంద్రంలోని ఖిల్లా రామాలయంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై సీతారాముల విగ్రహాలను ఉంచి పండితులు కంధాళై నర్సింహామూర్తి కళ్యాణ తంతు జరిపారు. కళ్యాణంలో ముఖ్య ఘట్టాలైన పాదప్రక్షాళనం, మధుపర్కం, యజ్ఞోపవీత ధారణ, కన్యాదానం తదితర తంతులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాదంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కోశాధికారి వాసు, కళ్యాణ దాతలు శ్రీనివాస్, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సుభాష్‌నగర్ రామాలయంలో సీతారాముల కళ్యాణాన్ని ఆలయ అర్చకులు తులసీమురళీధరచార్య, కంధాళై రామవాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

విత్తన క్షేత్రంలో మయూర సోయగాలు

నాగిరెడ్డిపేట, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల్తుమ్మెద ప్రభుత్వ విత్తన క్షేత్రం భూముల్లో మయూరాలు విహరిస్తూ మంగళవారం కనువిందు చేశాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఎటుచూసినా ప్రకృతి పచ్చదనంగా మారింది. దీంతో అడవుల్లో ఉండాల్సిన నెమళ్లు బయట కనిపిస్తున్నాయి. విత్తన క్షేత్రం భూముల్లో గుంపులుగా తిరుగుతూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, హాయిగా విహరిస్తూ కనువిందు చేస్తున్నాయి. పురివిప్పి నాట్యం ఆడుతున్నాయి. ఈ అందమైన నెమళ్లను ఆ వైపుగా వెళ్తున్న వాహనదారులు ఆగి మరీ ఈ అందాలను చూసి ఫోన్లలో చిత్రాలు తీసుకుంటున్నారు.


విత్తన క్షేత్రంలో కనువిందు చేస్తున్న నెమళ్లు

బాన్సువాడలో బాలీవుడ్ సినిమా

బాన్సువాడటౌన్ , అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ పట్టణంలో సినిమా షూటింగ్ సందడి నెలకొంది. వాంపైర్ సాగ అనే బాలీవుడ్ సినిమాను దర్శకుడు జుబర్ కె.ఖాన్ తెరకెక్కించనున్నారు. ఈ మేరకు పాతబాన్సువాడలో షూటింగ్ కొనసాగింది. దీంతో షూటింగ్ చూసేందుకు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అయితే గతంలో హిట్టయిన ఫిదా సినిమా కూడా బాన్సువాడలోనే షూటింగ్ జరగడం విశేషం.


షూటింగ్‌లో పాల్గొన్న హీరో, హీరోయిన్

నీటిట్యాంకు కూల్చివేయాలి

● పంచాయతీ కార్యదర్శికి బీజేపీ నాయకుల వినతి

నసురుల్లాబాద్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంకోల్‌లో ఉన్న మంచినీటి ట్యాంక్ కూల్చివేయాలని పంచాయతీ కార్యదర్శి సౌందర్యకి బీజేపీ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీటిట్యాంకు శిథిలావస్థకు చేరుకుందని, ట్యాంకు నిర్మాణం జరిగి సుమారు 30ఏళ్ల పైనే ఉంటుందన్నారు. ఈ విషయంలో అధికారులు చొరవ తీసుకొని కూల్చివేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హన్మాండ్లు, మాజీ సర్పంచ్ మైసబోయి, పోషయ్య, సాకేత్, రవికాంత్, సాయిలు, శంకర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

వాటర్‌ట్యాంక్ ఎక్కి వ్యక్తి హల్‌చల్

- తన ఇంటి ఎదుట నీటితొట్టె నిర్మాణ విషయమై గ్రామస్థులతో గొడవ
- పోలీసుల రాకతో సద్దుమణిగిన వివాదం

భిక్కనూరు, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): తనకు న్యాయం చేయాలంటూ భిక్కనూరు మండలం గుర్జగుంటలో ఓ వ్యక్తి మం గళవారం వాటర్ ట్యాంక్ ఎక్కి హల్‌చల్ చేశాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుంట ప్రభాకర్‌రెడ్డి గ్రామ ప్రారంభంలో నీటితొట్టి ముందు ప్లాట్ కొనుగోలు చేసి ఇల్లు నిర్మించాడు. ఈ ఇంటికి నీటితొట్టి వాస్తుకు అడ్డువస్తుందని ఇటీవలే దానిని కూల్చివేశాడు. ఈ విషయమై గ్రామస్థులు కల్పించుకుని నీటి తొట్టిని కూల్చివేసిన చోటనే మళ్లీ నిర్మించాలని తేల్చిచెప్పారు. దీనికి వేరే చోట నిర్మించి ఇస్తానని ఆయన చెప్పగా గ్రామస్థులు ఒప్పుకోలేదు. అదే స్థానంలో నిర్మించ డానికి ఏర్పాట్లుచేశారు. దీంతో మనస్థాపానికి గురైన ప్రభాకర్ వాటర్‌ట్యాంకు ఎక్కి గుర్తుతెలియని పురుగుల మందు సేవించాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ట్యాంక్‌పై నుంచి దిగి రావాలని బతిమిలాడారు. నీటితొట్టెను నిర్మించబోమని చెప్పినా దిగిరాలేదు. అరగంట పాటుగా అక్కడే ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై అంజనేయులు వెంటనే పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకుని ప్రభాకర్‌రెడ్డితో మాట్లాడి న్యాయం చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్థుల సహాయంతో అతడిని కిందకు దించి చికిత్స నిమిత్తం పోలీసు వాహనంలోనే ఆసుపత్రికి తరలించారు.



ట్యాంకు ఎక్కిన వ్యక్తిని కిందకు తీసుకువస్తున్న గ్రామస్థులు



ట్యాంకు ఎక్కిన ప్రభాకర్‌రెడ్డి

ఎస్సారెస్పీలోకి 22వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మెండోర, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఉత్తర తెలంగాణ జిల్లాలను సస్యశ్యామలం చేస్తున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుండి 22వేల 290 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరడంతో ప్రాజెక్టులోకి వచ్చినటు వరదను వచ్చినట్లు ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా గోదావరిలోకి ప్రాజెక్టు ప్రధాన కాలువల ద్వారా విడుదల చేస్తున్నారు. 4 వరద గేట్ల ద్వారా గోదావరిలోకి 12వేల 500 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నుండి కాకతీయ కాలువ ద్వారా 5000 క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా గోదావరిలోకి 3000 క్యూసెక్కులు, సరస్వతి కాలువకు 650 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 200 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 709 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం 1091 అడుగుల 80 టీఎంసీల నీటినిల్వ ఉందని ప్రాజెక్టు అధికారులు తెలియజేశారు.



బ్యాగులు,ప్లేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు బ్యాగులు,ప్లేట్ల పంపిణీ

కామారెడ్డి రూరల్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 35వ వార్డులో గల అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు బ్యాగులు, ప్లేట్లు, గ్లాసులను గ్రామానికి చెందిన రాజేశ్వరి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులను విద్యాభ్యాసం వైపు నడిపించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజుపాటిల్, అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరి, పోచయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాల తనిఖీ నిర్వహిస్తున్న డీపీఎం

రికార్డులు సక్రమంగా నిర్వహించుకోవాలి

సదాశివనగర్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): మహిళా సమాఖ్య పరిధిలోని మహిళా సంఘాల పుస్తక నిర్వహణను పక్కాగా నిర్వహించాలని డీపీఎం రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఇంటర్నల్ ఆడిటర్లు మురళి, మాణిక్ రావు ఆధ్వర్యంలో కొన సాగుతున్న ఇంటర్నల్ ఆడిట్ పుస్తక నిర్వహణను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీపీఎం మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 నుంచి 30 సెప్టెంబరు 2025 వరకు మండల సమాఖ్యలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై అడిట్ నిర్వహించామని తెలిపారు. మండల సమాఖ్య ఆర్థిక లావాదేవీలు సక్రమంగా నిర్వహించాలని, జమ ఖర్చులకు సంబంధించి ప్రతి దానికి బిల్లులు సమర్పించాలని సమాఖ్య అకౌంటెంట్ రమేష్‌ను ఆదేశించారు. మండల సమాఖ్య నుండి తీసుకున్న సీఐఎఫ్ అప్పులు ప్రతినెల చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య సిబ్బంది రమేష్, అంజయ్య, భూమయ్య, నరేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



రమేష్‌కు ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న డీఆర్ఎం

సాహసానికి దక్కిన ప్రశంస

భిక్కనూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలకు భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ సమీపంలో రైల్వేట్రాక్ కొట్టుకుపోయింది. కాగా అదేసమయంలో వస్తున్న రైలును భిక్కనూరు రైల్వేస్టేషన్ ట్రాక్ మెంటైనర్ రమేష్ సాహసం చేసి మరీ ఆపి ప్రమాదం జరగకుండా కృషిచేశారు. ఈ మేరకు మంగళవారం డీఆర్ఎం సంతోష్‌కుమార్ వర్మ రమేశ్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్ భవన్‌లో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రమేష్‌ను డీఆర్ఎం, రైల్వేసిబ్బంది ఘనంగా సన్మానించి అభినందించి ఆయన సాహసాన్ని కొనియాడారు. అనంతరం రమేష్ రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గోడపత్రులను ఆవిష్కరిస్తున్న అధికారులు

హక్కుల భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యం

పాల్వంచ, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): బాలికలకు సమాన విద్యా అవకాశాలను కల్పించి హక్కుల పరిరక్షణ భద్రతపై అవగాహన పెంచడమే అంతర్జాతీయ బాలిక దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి అన్నారు. పాల్వంచ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ.. బాలికలకు విద్యా అవకాశాలను కల్పించడం అంటేనే దేశ భవిష్యత్తును నిర్మించడం అని భావించాలని పేర్కొన్నారు. అనంతరం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ మాట్లాడుతూ.. ఇస్రో సంస్థను సందర్శించడానికి జరిగిన అర్హత పరీక్షలో పాల్వంచ పాఠశాల నుంచి 200లకు పైగా విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. అయితే అందులో 50మంది విద్యార్థులు ఉత్తీర్ణులైతే బాలికలే ప్రథమ స్థానంలో ఉండి ఇస్రో సంస్థని సందర్శించడానికి అర్హులైనందుకు ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో డీఈవో రాజు, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, రోచిస్మా, తహసీల్దార్ హిమబిందు, ఎంఈవో రాంమనోహర్ రావు, ఎంపీడీవో శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి, హెచ్ఎం గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



లింగంపేటలో దుకాణాలను తనిఖీ చేస్తున్న డీఆర్‌డీఓ

మహిళా సంఘాల దుకాణాల్లో తనిఖీలు

లింగంపేట, అక్టోబర్ 14, (ఆంధ్రజ్యోతి): లింగంపేట మండల కేంద్రంలో శ్రీనిధి, బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు తీసుకొని ఏర్పాటుచేసుకున్న మహిళా సంఘాల సభ్యుల దుకాణాలను మంగళవారం డీఆర్‌డీవో సురేందర్ తనిఖీ చేశారు. మండలంలో వ్యాప్తంగా 374 సంఘాలకు రూ.28.43 కోట్ల రుణాలు ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. మండల లక్ష్యం రూ.44కోట్లు అని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రుణాలను ఇస్తున్నామని చెప్పారు. రుణాలు తీసుకున్న మహిళలు వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మండల కేంద్రంలోని ఓ వస్త్ర దుకాణం, టెంట్ హౌజ్‌లను తనిఖీ చేశారు. లోన్ తీసుకున్న విధానం, వ్యాపారాల లావాదేవీలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఎంపీడీవో నరేష్, ఏపీఎం వినోద్, సీసీ గంగరాజు, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ అమల, మహిళలు ఉన్నారు.

చిరుధాన్యాలను తప్పనిసరిగా తీసుకోవాలి

కోటగిరి,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతలు పోషకాహార లోపాన్ని నివారించేందుకు తప్పనిసరిగా ఆకు కూరలతో పాటు చిరు ధాన్యాలను తీసుకోవాలని బోధన్ ఐసీడీఎస్ సీడీపీవో పద్మజ సూచించారు. పోతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల్లో రక్త హీనత రాకుండా బలమైన పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారం తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. ప్రతి నిత్యం యోగాను అలవాటు చేసుకోవాలని త ద్వారా మానసికంగా, ఆరోగ్యంగా, దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.



పోషణమాసంలో మాట్లాడుతున్న బోధన్ సీడీపీవో పద్మజ



తరలివెళ్లిన రామారెడ్డి మండల పార్టీ నాయకులు

జిల్లా సమావేశానికి తరలిన నాయకులు

రామారెడ్డి, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రామారెడ్డి మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో పార్టీ అబ్జర్వర్ రాజపాల్ కరోలా, కాంగ్రెస్ జిల్లా అధ్యకుడు కైలాస్ శ్రీనివాస్ రావు గుప్తా, మాచారెడ్డి సొసైటీ చైర్మన్ స్వామి గౌడ్, డిడిసి రాతుల రెడ్డి నాయక్, మండల ప్రధాన కార్యదర్శి రగోతం రెడ్డి, నాయకులు బండి ప్రవీణ్, దుంపల బాలరాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంక్

సిరికొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) చిన్న నాటి నుండి చదువులో చురుగ్గా ఉండి డివిజనల్ అకౌంట్ అధికారి ఉద్యోగాన్ని సంపాదించి శభాష్ అనిపించుకున్నారు సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామానికి చెందిన సంతోష్ కుమార్. పెద్దవాల్గోట్‌లో స్థిరపడ్డ కొండూర్ గ్రామవాస్తవ్యులు దండు శివకుమార్, జ్యోతి దంపతుల కుమారుడు చిన్ననాటి నుండే చదువులో పాట ఆటపాటలతో చురుగ్గా ఉండే సంతోష్‌కుమార్ కష్టపడి చదివి రెండు ఉద్యోగాలు సంపాదించారు. ఎస్ఎస్‌సీ సీజీఎల్ నిర్వహించిన పరీక్షలో కష్టమ్స్ అధికారి ఉద్యోగాన్ని సంపాదించారు. ఆ తర్వాత ఆడిట్ అధికారి ఉద్యోగాన్ని సంపాదించాడు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన డీఏవో పరీక్షలో రాష్ట్రంలో 8వ ర్యాంకు, జిల్లాలో 3వ ర్యాంకు సాధించి కామారెడ్డిలో డివిజన్ అకౌంట్స్ అధికారి ఉద్యోగాన్ని సంపాదించుకున్నారు. రెండు రోజులు క్రితం కామారెడ్డిలో డివిజనల్ అకౌంట్స్ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు. తల్లి వృత్తి రీత్యా ఉపాధ్యాయురాలు కాగా తండ్రి శివకుమార్ సర్వీస్ సెంటర్‌ను నిర్వహించే వారు.కూతురు కూడ ప్రభుత్వం ఉద్యోగి అని వారు తెలిపారు.



సంతోష్‌కుమార్‌ను అభినందిస్తున్న తల్లిదండ్రులు

చేతుల శుభ్రతతో ఆరోగ్యం

ఇందూరు , అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఏటా అక్టోబరు 15న ప్రపంచ హ్యాండ్ వాషింగ్ డేను ప్రపంచవ్యాప్తంగా జరుపుకొంటారు. నిర్మల్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య శాఖలు ఈ సంద ర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. వి ద్యార్థులకు చేతులు సరిగ్గా కడుక్కోవడంపై ప్రదర్శ నలు చేయడం, చిన్న పిల్లల్లో ఈ అలవాటు పెంపొందించేందుకు పాటలు, పోస్టర్లు, ర్యాలీలతో అవగాహన కల్పిస్తారు. ఉపాధ్యాయులు, ఆరోగ్య కా ర్యకర్తలు 'శుభ్రతే ఆరోగ్యానికి సూచికని. ప్రతి ఒక్క రూ రోజువారీ జీవితంలో చేతులు కడుక్కోవడాన్ని అలవాటు చేసుకుంటే కుటుంబం ఆరోగ్యం గా ఉంటుందని అవగాహన కల్పిస్తున్నారు. మానవ శరీ రానికి వ్యాధులు చేర్చే 80 శాతం సూక్ష్మజీవులు చేతుల ద్వారావస్తాయని పిల్లలకు తెలియజెపుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దాసు

వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలి

జక్రాన్‌పల్లి , అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని తెలంగాణ ఆదర్శ పంచాయితీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని తొర్లికొండ గ్రామంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం రాష్ట్రంలో గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బానుచందర్, స్థానిక నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, చిట్టిబాబు, రాజన్న, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.



పోలీసుల విధుల గురించి వివరిస్తున్న ఎస్సై

పోలీసుల త్యాగాలు మరువలేనివి

సిరికొండ,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : విధులు నిర్వర్తించే క్రమంలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని సిరికొండ ఎస్సై జాడీ రామకృష్ణ అన్నారు. ఓపెన్ హౌజ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిరికొండ పోలీస్ స్టేషన్‌లో ప్రతిభ పాఠశాల విద్యార్థులకు పోలీస్ శాఖలో ప్రతి విభాగం గురించి ఎస్సై వివరించారు. రిసేప్షన్, క్రైం సెక్షన్, వాటి పనితీరుని విద్యార్థులకు అర్థమయ్యేల వివరించారు. పోలీస్ శాఖలో భద్రత విధులు,మహిళల రక్షణలో పోలీసుల పాత్ర, 100, 112 వంటి అత్యవసర సేవల గురించి విద్యార్థులకు ఎస్సై వివరించారు.నేరాలను నివారించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతైన అవసరమన్నారు. చట్టాల పట్ల నేటి యువతరం గౌరవాన్ని పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఎస్సై రామకృష్ణ సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం తరఫున హరీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కలాం జయంతి వేడుకలకు తరలిరావాలి

కామారెడ్డిటౌన్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలకు కవులు, రచయితలు అధిక సంఖ్యలో హాజరుకావాలని తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్‌శిక్షక్ ఒక ప్రకటనలో కోరారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ భవనంలో సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

మహిళ ఆత్మహత్యకు కారణమైన వ్యక్తి రిమాండ్

లింగంపేట, అక్టోబర్ 14, (ఆంధ్రజ్యోతి): మండలంలోని మెంగారం గ్రామానికి చెందిన చింతకుంట రవి ఓ మహిళ ఆత్మహత్యకు కారణమైనందుకు అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు. వివరాలు.. బిచ్కుంద దాకు చెందిన ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని ఆమె దగ్గరనుంచి తన అవసరాలకు డబ్బులు, బంగారం తీసుకుని తిరిగి ఇవ్వకుండా ఆమెను శారీరకంగాను, మానసికంగా హింసించాడు. దీంతో ఆమె పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. విచారణ జరిపి రవిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

విశ్రాంత ఎస్ఐకి సన్మానం

రెంజల్, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): పోలీస్ సంస్మరణ మాసోత్సవాల్లో భాగంగా రెంజల్ మండలం కందకుర్తి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్ఐ దేవరావుకు రెంజల్ ఎస్ఐ చంద్రమోహన్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. పోలీసు వృత్తిలో కానిస్టేబుల్‌లో విధులు నిర్వహించి ఎస్ఐగా పదోన్నతి పొంది రిటైర్డ్ అయిన దేవరావు సేవలను గుర్తిస్తూ పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా సన్మానించినట్లు ఎస్ఐ తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుళ్లు సునీత, బలపత్, ప్రణీత్, గ్రామస్థులు సిరాజ్ బేగ్ తదితరులున్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

వేల్పూర్ , అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీవో బాలకిషన్ అన్నారు. మంగళవారం వేల్పూర్ మండల లేవల్ పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉషారాణి హాజరై మాట్లాడారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి, ముర్రుపాల ప్రాముఖ్యత, వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి, పిల్లల పెరుగుదల వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, ఆటల పోటీలు, వంటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సెప్టెంబర్ నెలలో జన్మించిన పాపకు బేబి జన్మోత్సవ్ కిట్టు బాలింతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉషారాణి, సీహెచ్‌వో, అంగన్‌వాడి టీచర్లు వసంత, వీణ, మీనా కుమారి, రూపలత, మంజులా, శ్రావణ్య, అనిత, శారద, సువర్ణ, వనిత మండల వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడి టీచర్లు, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



వేల్పూర్‌లో సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

కమ్మర్‌పల్లి, అక్టోబరు 14,: (ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి మండలకేంద్రంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రి అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభించింది. స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ శిబిరానికి గ్రామస్థులతో పాటు ఇతర గ్రామాల ప్రజలు తరళివచ్చి బిపి, షుగర్, ఈసీజి ఇతరత్ర వ్యాదుల వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అశీష్ సుమారు 70 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిభిరంలో స్టాఫ్ నర్స్‌లు స్వరూప, రవి, మోహన్, హెచ్‌డిఎఫ్‌సి మేనేజర్‌రాజాగంబీర్, అసిస్టెంట్ మేనేజర్ సదాశివ్, సీనియర్ అడ్వైజర్ కొమ్ముల శ్రీనివాస్, పెంబర్తి నరేష్, పంచాయితీ కార్యదర్శి గంగ జమున గ్రామకమిటి అద్యక్షులు బోగ రామస్వామి, కమిటి సభ్యులు పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న డా.అశీష్

గర్భిణులకు సీమంతాలు.. చిన్నారులకు అన్నప్రాసన

ఆర్మూర్ , అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బాలింతలు, గర్భిణీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి రసూల్ బి అన్నారు. ఆర్మూర్ మండలం పిప్రి సెక్టర్‌లోని మంథని గ్రామంలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిణి రసూల్ బి మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీల్లో పోషకాహారం లోపించకుండా తీసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి వివరించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో భార్గవి, ఆర్మూర్ ఎంపీడీవో శివాజీ, అంగన్‌వాడి సూపర్ వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

అడ్లూర్‌లో అంధకారం

- అడ్లూర్ 2వ వార్డులో వెలుగని వీధి దీపాలు
- నిత్యం అవస్థలు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

కామారెడ్డి రూరల్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాలో గ్రామీణ ప్రాంతంగా ఉన్న అడ్లూర్ కామారెడ్డి మున్సిపాలిటీలో కలిశాక అభివృద్ధికి దూరమవుతుందనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. గ్రామంలోని రెండవ వార్డులో ప్రధాన రహదారి, కామారెడ్డి నుంచి అడ్లూర్‌కి ప్రవేశించే రోడ్డు మార్గంలో వీధి దీపాలు వెలగక దాదాపు మూడు నెలలు అవుతోంది. అయినప్పటికీ మున్సిపల్ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. వార్డులో వీధి దీపాల సమస్య ఉందని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. రాత్రి సమయంలో బయటకు వెళ్లాలంటే నిత్యం అవస్థలు పడుతున్నారు. దీంతో రోడ్ల పక్కన చెత్తచెదారం, డ్రైనేజిలు అపరిశుభ్రంగా ఉండడంతో రోడ్ల పైకి రాత్రి సమయంలో విషపురితమైన పాములు వస్తున్నాయని కాలనీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు దృష్టి సారించి ఈ సమస్యను పరిష్కరించేలా మున్సిపల్ అధికారులను ఆదేశించాలని కోరుతున్నారు.

మహిళకు కుట్టుమిషన్ అందజేత

ఆర్మూర్ టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళ రేష్మకు మంగళవారం కుట్టుమిషన్ అందజేశారు. కుట్టుమిషన్ ద్వారా జీవనోపాధి కలుగుతుందని అందజేసినట్లు లయన్స్‌క్లబ్ ఆఫ్ గ్రీన్ అధ్యక్షుడు ఆకుల రాజు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ గ్రీన్ ప్రధాన కార్యదర్శి లీడర్ శ్రీను, కోశాధికారి గోపికృష్ణ, అల్జాపూర్ రాజేష్, బారడ్ బాలాజీ రావ్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- కానిస్టేబుల్
ప్రియ 35- కాంతార
దర్శన్- మిరాయి

బాన్సువాడ

మహేశ్వరి ఓజీ
వెంకటేశ్వర కాంతారా

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.140	రూ.150
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230